## క్లుప్తంగా

### చంద్రబాబు మాయమాటలు నమ్మొద్దు



ప్రచారం సాగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప,నాయకులు

**అగళి:** ఎన్నికల్లో చంద్రబాబు చెప్పే మాయమాటలు ఎవరూ నమ్మొద్దని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప ప్రజలను కోరారు. ఆదివారం నందరజనపల్లి, మధూడి గొల్లహట్టి, కోమరేపల్లి, కంమదపల్లి, కదరేపల్లి, తోణసన్నపల్లి, కదరేపలి గొల్లహట్టి గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈసందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు అధికారమే ధ్యేయంగా అనేక మోసపూరిత హామీలను ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత హామీలను తుంగలో తొక్కారన్నారు. ఆచరణ సాధ్యంకాని హామీలను ఇస్తూ మరోసారి మోసం చేయడానికి ప్రజల ముందుకు వస్తున్నాడన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల హామీలను 99.95 శాతమ అమలు చేశారన్నారు. అర్హులందరికీ కులమత పార్టీలకతీతంగా పథకాలు ఇంటి వద్దే అందించారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కొనసాగేందుకు జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్‌చార్జ్ అనంతరాజు, రాష్ట్ర కార్యదర్శులు వైఎస్ రవిశేఖర్‌రెడ్డి, జీబీ శివకుమార్, రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, డైరెక్టర్ గగన, ఎంపీపీ రేణుక, వైస్ ఎంపీపీ గాయంత్రి, నిర్మలమ్మ, మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, గుండిబడ మండల కన్వీనర్ యంజారేగౌడ్, సర్పంచ్ శివకుమార్ పాల్గొన్నారు.

**వైఎస్సార్‌సీపీలోకి చేరిక**

కరిదాసన్నపల్లికి చెందినకాంగ్రెస్ నాయకుడు రాజన్న వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. రాజన్నకు ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

### మడకశిరకు చేరుకున్న ఈవీఎంలు

**మడకశిర:** సార్వత్రిక ఎన్నికల ఉపయోగించే ఈవీఎంలు ఆదివారం మడకశిరకు చేరుకున్నాయి. వీటిని స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో ఎన్నికల అధికారులు రాజకీయ పార్టీల నేతల సమక్షంలో భద్రపరిచారు. ఈ సందర్భంగా ఆర్ఓ గౌరిశంకర్‌రావు, ఏఆర్ఓ వెంకటేష్, ఎన్నికల విభాగం డీటీ మారుతిప్రసాద్ వీటిని పరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికలకు ఉపయోగించడానికి 289 బ్యాలెట్ యూనిట్లు, 289 కంట్రోల్ యూనిట్లు, 348 వీవీ ప్యాట్లు వచ్చాయి. పార్లమెంట్ ఎన్నికలకు ఉపయోగించడానికి 291 బ్యాలెట్ యూనిట్లు, 291 కంట్రోల్ యూనిట్లు, 348 వీవీ ప్యాట్లు వచ్చినట్లు ఎన్నికల విభాగం డీటీ మారుతిప్రసాద్ తెలిపారు.

### నేడు ఎన్నికల ప్రచారం

**లేపాక్షి:** కోడిపల్లిలో సోమవారం ఉదయం 7 గంటలకు వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, టీఎస్ దీపిక ప్రచారం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ నారాయణ స్వామి ఆదివారం తెలిపారు.

**రొద్దం:** దొడగట్ట గ్రామం నుంచి సోమవారం ఉదయం 8 గంటలకు మంత్రి ఉషశ్రీచరణ్ ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నట్లు ఎంపీపీ చంద్రశేఖర్ ఆదివారం తెలిపారు. దొడగట్ట, రెడ్డిపల్లి, తాడంగిపల్లి, మోపుర్లపల్లి, నారనాగేపల్లి, బూచెర్ల, ఆర్ లోచెర్ల పంచాయతీల్లో ప్రచారం సాగుతుందన్నారు.

# జగన్‌పై హత్యాయత్నం అమానుషం

- ఓటమి భయంతోనే దుశ్చర్య
- మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప,మాజీ మంత్రి నర్సేగౌడ్

**మడకశిర:** ఓటమి భయంతోనే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కుట్ర చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై హత్యాయత్నం చేయించారని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై విజయవాడలో జరిగిన హత్యయత్నాన్ని ఖండిస్తూ మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ కార్యాలయంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈరలక్కప్ప, మాజీ మంత్రి నర్సేగౌడ్, రాష్ట్ర కార్యదర్శి వైఎస్ రవిశేఖర్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు జీవితమంతా కుట్రలు, కుతంత్రాలేనని విమర్శించారు. వైఎస్‌జగన్ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బస్సుయాత్రకు భారీగా ప్రజాదరణ లభిస్తుండడంతో వారు తట్టుకోలేకపోతున్నారన్నారు. ఎలాగైనా సరే ఈబస్సుయాత్రను ఆపాలని కుట్ర పన్ని వైఎస్ జగన్‌పై హత్యాయత్నం చేయించారని ధ్వజమెత్తారు. చంద్రబాబు, పవన్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబు అధికారంలోకి రావడం సాధ్యం కాదన్నారు. చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలన్నారు. ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులైన వారిని అరెస్ట్ చేయాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు మరింత భద్రత పెంచాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామిరెడ్డి, జిల్లా బీసీ విభాగం కార్యదర్శి శ్రీరాములు, నాయకులు బలరామ్, కవిత, హనుమంతరాయుడు, ఫణియాదవ్, నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై హత్యాయత్నం అమానుషమైన ఘటన అని రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌కు రోజురోజుకు ప్రజాదరణ పెరుగుతుండడంతోనే ఓర్వలేక దుష్టశక్తులు హత్యాయత్నం చేయించాయని విమర్శించారు. చంద్రబాబు ఇలాంటి దాడులను ప్రోత్సహించడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని తెలిపారు. ఈఘటనపై ఈసీ సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మండల కన్వీనర్ రామిరెడ్డి, పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, జిల్లా బీసీ విభాగం కార్యదర్శి శ్రీరాములు, కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజగౌడ్, సీనియర్ నేత, న్యాయవాది అశ్వర్థనారాయణ పాల్గొన్నారు.



మధూడిలో నల్లబ్యాడ్జీలతో నిరసన చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప నాయకులు

**పావగడ:** ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై శనివారం రాత్రి బస్సు యాత్రలో జరిగిన హత్యాయత్నం దారుణమని స్థానిక తాలూకా రెడ్డి జన సంఘం అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటన పై విజయవాడ పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి నిందితులు ఎంతటి వారైనా అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సంఘం ఉపాధ్యక్షుడు ధనుంజయ రెడ్డి, కార్యదర్శి నాగార్జునరెడ్డి, సంయుక్త కార్యదర్శి నరసరెడ్డి, ట్రెజరర్ నాగభూషణ తదితర డైరెక్టర్లు ఉన్నారు.

**హేయమైన చర్య**

**అగళి:** మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై శనివారం రాత్రి హత్యాయత్నం చేయడం హేయమని ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, రాష్ట్ర కార్యదర్శి వైఎస్ రవిశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మధూడి గ్రామంలో నల్లబ్యాడ్జీలతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌కు రోజురోజు వస్తున్న ప్రజాభిమాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడ్డాయని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరికాదన్నారు. రాష్ట్ర కార్యదర్శులు జీబీ శివకుమార్, రంగేగౌడ్, రాష్ట్ర కుంచిటిగ వక్కలిగా కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, ఎంపీపీ రేణుక, వైస్ ఎంపీపీ గాయంత్రి, నిర్మలమ్మ, మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, గుండిబడ మండల కన్వీనర్ యంజారేగౌడ్, సర్పంచ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**గుడిబండ:** సీఎం వైఎస్ జగన్‌పై హత్యాయత్నం పిరికిపందల చర్య అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ యంజారేగౌడ్ విమర్శించారు. ఆదివారం ఆయన జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గిరిధర్ తదితరులతో కలసి విలేకరులతో మాట్లాడారు. దోషులను వెంటనే పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు.

**రొద్దం:** విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని ఖండిస్తూ ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం దుండుగులను శిక్షించాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బి.తిమ్మయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు ధనుంజయరెడ్డి, సినిమా నారాయణ, అమీర్, రామచంద్రారెడ్డి, శంకర్, షఫీవుల్లా, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

**పెనుకొండ:** ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వైఎసార్ సీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సాయి లాడ్జిలో నగర పంచాయితీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, వైస్ చైర్మన్ సునీల్, వైఎసార్ సీపీ పట్టణ కన్వీనర్ బోయనరసింహ, కౌన్సిలర్‌లు విలేకరులతో మాట్లాడారు. మేమంతా సిద్ధం బస్సుయాత్రలో ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకపోయిన టీడీపీ, జనసేన శ్రేణులు కక్షగట్టి ముఖ్యమంత్రిపై క్యాట్‌బాల్‌తో హత్యాయత్నంకు ఒడిగట్టాయన్నారు. నేరుగా జగనన్న జగనన్నను ఎదుర్కొనే దమ్ములేక అంతమొందించాలన్న కుట్రలకు తెరలేపడం దారుణమన్నారు. కౌన్సిలర్ రఘునాథరెడ్డి, నాయకులు గుట్టూరు అంజినేయులు, జయశంకర రెడ్డి, ఫరీద్, బోయబాబు, శ్రీరాములు, కొండలరాయుడు, రాము పాల్గొన్నారు.

**కుట్రలు చేయడంలో చంద్రబాబును మించిన వారు లేరు**

**హిందూపురం:** కుట్రలు, కుతంత్రాలు చేయడంలో చంద్రబాబును మించిన వారు లేరని వైఎస్సార్‌సీపీ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.నవీన్‌నిశ్చల్ విమర్శించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని ఆదివారం ఆయన తీవ్రంగా ఖండించారు. సీఎం వైఎస్ జగన్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. జగనన్న రక్తం కళ్ల జూసిన చంద్రబాబు, ప్రతిపక్షపార్టీలకు పుట్టగతులు లేకుండా పోతాయన్నారు. జరగనున్న ఎన్నికల్లో ఓటుతో ప్రజలు కుట్రలు, కుతంత్రాలతో గద్దెనెక్కాలని కలలు కంటున్న చంద్రబాబు అండ్‌కోకు సరైన బుద్ధిచెబుతారన్నారు.

### హత్యాయత్నం చంద్రబాబు కుట్రే

**హిందూపురం:** జగనన్నపై హత్యాయత్నం చంద్రబాబు కుట్రేనని వైఎస్సార్‌సీపీ హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి టిఎస్.దీపిక ఆరోపించారు. ఆదివారం చిలమత్తూరు మండలం కోడూరు అంబేడ్కర్ సర్కిల్ వద్ద సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నాన్ని నిరసిస్తూ దీపిక, నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడలో నీచ రాజకీయాలకు చంద్రబాబు మళ్లీ తెరదీశారన్నారు. అప్పట్లో వంగవీటి మోహన్‌రంగాకు వస్తున్న ప్రజాదరణ ఓర్వలేక హత్య చేయించారని, ఇప్పుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పెరుగుతున్న ప్రజాఆదరణకు భయపడి దాడులకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రాజకీయంగా ఎదుర్కొన లేకనే దొంగచాటుగా దాడులకు పాల్పడటం పిరికి పందల చర్య అని, ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలు రాజకీయంగా సమాధి చేయడం తథ్యమన్నారు. చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తంరెడ్డి, వైస్ ఎంపీపీ అంజలీదేవి, కోడూరు, పలగలపల్లి సర్పంచ్‌లు మురళీ, శంకర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు హనుమంతరెడ్డి, గిరిధర్, రాజు,మద్దిపి లక్ష్మినారాయణ, ఎంపీటీసీలు ఆదినారాయణ, మంజునాథరెడ్డి, మాజీ మండల కన్వీనర్ సదాశివరెడ్డి, రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాదరణ ఓర్వలేకే హత్యాయత్నం



మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీ చరణ్

**సోమందేపల్లి:** జగనన్నకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వ లేకనే టీడీపీ నేతలు హత్యాయత్నం చేయించారని మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ ఆరోపించారు. ఆదివారం ఆమె మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజా క్షేత్రంలో గెలవలేమన్న భయంతోనే కూటమి నేతలు కుట్రలు పన్నుతున్నారన్నారు. 175 ఎమ్మెల్యే, 25 ఎంపీ స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు గెలవబోతున్నారని చెప్పారు. రాష్ట్రా వ్యాప్తంగా బస్సు యాత్రకు వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేక హత్యాయత్నంకు తెరలేపారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ఏలాగైన గెలవాలని దౌర్జన్యాలకు దిగుతున్న కూటమి పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. హత్యాయత్నం చేసిన నిందితులను వెంటనే పోలీసులు పట్టుకోవాలని డిమెండ్ చేశారు. పొరబాటున టీడీపీకి ఓటు వేస్తే రాష్ట్రంలో శాంతి భద్రతలు గాడి తప్పి హింస చెలరేగే అవకాశం ఉందని, ప్రజలు వారి తీరును గమనించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకట రత్నం, జెడ్పీటీసీ అశోక్, మాజీ సర్పంచులు రమకాంత్ రెడ్డి, కంబాలప్ప, వైస్ సర్పంచ్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బూటకపు హామీలు నమ్మొద్దు

- మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ



మంత్రి ఉషశ్రీ చరణ్, ఎంపీ అభ్యర్థి శాంతమ్మను గజమాలతో సన్మానిస్తున్న ప్రజలు

**గోరంట్ల:** ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చే బూటకపు హామీలు నమ్మొద్దని స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ ఉషశ్రీ చరణ్ , హిందూపురం ఎంపీ అభ్యర్థి శాంతమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం డ్డిచెరువుపల్లి, వడ్డిపల్లి, తమ్మినాయినపల్లి, పులగుర్లపల్లి, వడిగేపల్లి, గొల్లపల్లి బుడ్డపల్లి, బీఎస్ తాండ, బత్తలపల్లి, బోయిలపల్లిలో రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు 600లకు పైగా హామీలిచ్చి ప్రజలను మోసగించారన్నారు. ఇప్పుడు కూడా ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చేందుకు సిద్ధమయ్యారన్నారు. ప్రజలు ఓటుతో చంద్రబాబుకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. జగనన్న ఎన్నికల హామీలను 99.95 శాతం అమలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగేందుకు జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తమను గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ సభ్యుడు పాలేజరాంనాయక్, పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, మండల వ్యవసాయ సలహా కమిటీ చేర్మేన్ పోతుల రామకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నాగభూషణరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## జగనన్నను మరోసారి సీఎం చేసుకుందాం

**హిందూపురం:** జగనన్నతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, ఆయన్ను మరోసారి సీఎం చేసుకుందామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టిఎస్.దీపిక అన్నారు. వైఎస్సార్‌సీపీ నేత చౌళూరు మధుమతిరెడ్డితో కలిసి సంతేబిదనూర్, తుంగేపల్లి, హనుమేపల్లి, దేవరపల్లిలో మండల కన్వీనర్ రాము ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం సాగించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఐదేళ్ల ప్రజాపాలనలో ఎన్నో విప్లవత్మాకమైన మార్పులు తెచ్చారన్నారు.జగనన్నకు ప్రజల్లో వస్తున్న ఆదరణ ఓర్వలేక ఆయనపై రాళ్ల దాడి చేయించారన్నారు. దేవుడి దయ, ప్రజాశీర్వాదం ఉన్నంత వరకూ జగనన్నను ఎవరూ ఏమి చేయలేరన్నారు.

**ఎన్నికలొస్తే తప్ప పురం గుర్తుకు రాదు :**

ఎన్నికల వస్తే తప్ప బాలకృష్ణకి హిందూపురం ప్రజలు గుర్తుకు రారని దీపిక ఎద్దేవా చేశారు. అభిమానంతోదగ్గరకుపోయినా చెంపలు వాచీపోతాయని, అలాంటి నాయకుడు మనకు అవసరమా అన్నారు. సర్పంచ్‌లు లలిత, దేవరాజు, నేత కొటిపి హనుమంత్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు గిరి, బాబురెడ్డి, వైస్ సర్పంచ్ హరి, సింగిల్ విండో అధ్యక్షుడు రంగనాథ్, నాయకులు బాబురెడ్డి, బాబు ఆనంద్, రమేష్, ప్యారు, అబు బాకర్, మన్సూర్, సిద్ధిక్, రామాంజి, నంద, చౌడప్ప ,శ్రీరాములు, షఫీవుల్లా, రామాంజి, తిప్పే రుద్రయ్య, రంగనాథ్, చంద్ర,దేవరాజు పాల్గొన్నారు.

**ప్రజా సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం**

**చిలమత్తూరు:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి టీఎస్ దీపిక అన్నారు. ఆదివారం వైఎస్సార్‌సీపీ నేత మధుమతిరెడ్డితో కోడూరు పంచాయతీలోని పలు గ్రామాల్లో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలన్నీ అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పురంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేయాలని, అందుకు ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆమె కోరారు. సీఎం జగన్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక భౌతిక దాడులకు తెగబడుతున్నారన్నారు. ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అంజలీదేవి, సర్పంచ్ మురళి, సింగిల్‌విండో చైర్మన్ హనుమంతరెడ్డి, ఎంపీటీసీలు మంజునాథరెడ్డి, ఆదినారాయణ, నేతలు ఇలియాజ్, సోమశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, అన్వర్ అహ్మద్, మాజీ మండల కన్వీనర్ సదాశివరెడ్డి, గిరిధర్‌రాజు, రమేష్, చిన్నప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



సంతేబిదనూర్‌లో ప్రచారం సాగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి టిఎస్.దీపిక, నాయకులు

### వ్యక్తికి తీవ్ర గాయాలు

**సోమందేపల్లి:** చాకరపల్లి సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి త్రీవంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు..బ్రాహ్మణపల్లికి చెందిన నరసింహ మూర్తి సోమందేపల్లిలోని కలర్ ఫ్యాక్టరీలో పని చేసేవాడు. ఆదివారం రాత్రి పని ముగించుకుని ఇంటికి వెళ్తుండగా వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతడిని హిందూపురం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

### జూదరుల అరెస్ట్

**పెనుకొండ రూరల్:** గోనిపేట గ్రామ రహదారిలోని అటవీ ప్రాంతంలో జూదం ఆడుతున్న 13 వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.33,260 నగదు స్వాధీనం చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ దాదాపీర్ తెలిపారు.

### జోరుగా ప్రచారం నిర్వహించండి

**మడకశిర:** మండలంలో ఇక నుంచి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్ కోరారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మండలంలోని నాయకులతో వారు సమావేశమై ఎన్నికల ప్రచారం పై చర్చించారు. పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, జెడ్పీటీసీ సరోజమ్మ, నాయకులు అశ్వర్థనారాయణ, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబుకు ఎన్నికల్లో బుద్ధి చెబుతాం

**చిలమత్తూరు:** వడ్డెర్లను విస్మరించిన టీడీపీ అధినేత చంద్రబాబుకు ఎన్నికల్లో బుద్ధి చెబుతామని న్యాయవాది ఆంజనేయులు అన్నారు. ఆయన ఆదివారం పలగలపల్లిలో వడ్డెర కులస్తులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 30 లక్షలకు పైగా ఓటర్లు ఉన్న వడ్డెర్లు 40 ఏళ్లుగా టీడీపీకి సేవ చేశారని, అయినా వారిని చంద్రబాబు పట్టించుకోలేదన్నారు. సీఎం వైఎస్ జగన్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేషన్లు, మున్సిపల్ చైర్మన్లు, దేవాదయ చైర్మన్లుగా అవకాశం కల్పించారన్నారు. వడ్డెర్లు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ వైపు నిలబడాలని ఆయన కోరారు.

# బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళుర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి టిఎస్.దీపిక, నాయకులు



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఈరలక్కప్ప

**హిందూపురం:** బడుగుల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టిఎస్.దీపిక అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక మెయిన్ రోడ్డు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని షిర్డీసాయి బాబా గుడి సమీపంలో ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక పట్టణాధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి దీపిక హాజరై కేక్‌ను కత్తిరించి పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అందరితో సమానంగా ఎదగాలని అంబేడ్కర్ ఆకాంక్షించారన్నారు. అదేబాటలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలతోపాటు విద్య వైద్యం అందిస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నేత గుడ్డంపల్లి వేణు రెడ్డి, నాయకులు జనార్ధన్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, కొటిపి హనుమంతరెడ్డి, ఏబ్లాక్ కన్వీనర్ మన్సూర్, కౌన్సిలర్లు చిన్నమ్మ, షాజియా,మణీ, నాగేంద్రమ్మ, శివ, ఆసిఫ్, మల్లికార్జున, మన్సూర్, రామచంద్ర, నాయకులు నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**లేపాక్షి:** స్థానిక బస్టాండు వద్ద అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయన జయంతిని వైఎస్సార్‌సీపీ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ఆదినారాయణ, మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎంపిటీసీ సభ్యులు ఆదినారాయణ, అశ్వత్తప్ప, కోఆప్షన్ సభ్యుడు బషీర్, మాజీ ఎంపీపీ హనోక్, అగ్రిబోర్డు చైర్మన్ ప్రభాకర్, మైనార్టీ సెల్ నాయకులు నిస్సార్, ఇర్ఫాన్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

**నవభారత నిర్మాత అంబేడ్కర్**

**మడకశిర:** రాజ్యాంగాన్ని రచించడం ద్వారా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నవభారత నిర్మాణానికి కృషి చేశారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప పేర్కొన్నారు. ఆయన ఆదివారం పట్టణంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ అన్ని వర్గాల ప్రజలకు నాయకుడన్నారు. అంబేడ్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందన్నారు. మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు వైసీ గోవర్ధన్‌రెడ్డి,వైఎస్ రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు, పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, జెడ్పీటీసీ సరోజమ్మ, జిల్లా బీసీ విభాగం కార్యదర్శిశ్రీరాములు, ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**మడకశిర:** పట్టణంలో ఆదివారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి, జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో కవితల పోటీలను నిర్వహించారు. జిల్లా రచయిత సంఘం అధ్యక్షుడు జాబిలిచాంద్‌బాషా కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. 75మంది కవులు ఈపోటీల్లో పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాది మెళవాయి గోవిందరెడ్డి, డీహెచ్‌పీఎస్ అధ్యక్షుడు హనుమంతు, ఉమర్‌ఫారుక్‌ఖాన్, స్థానిక దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**పావగడ:** స్థానిక తాలూకా కార్యాలయంలో ఆదివారం అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ సంతోష్ కుమార్ అంబేడ్కర్ చిత్ర పటానికి పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈఓ జానకి రాం, బీఈఓ ఇంద్రాణమ్మ, ఆర్ఐ రాజగోపాల పాల్గొన్నారు

**పరిగి:** స్థానిక వైఎస్సార్ సర్కిల్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఎమ్మార్పీఎస్, వివిధ దళిత సంఘాలు, బీఎస్పీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి జరిగింది. జెడ్పీటీసీ శ్రీరామప్ప, సర్పంచ్ లక్ష్మీదేవి, వైస్ సర్పంచ్ విష్ణు, ఎంపీటీసీ లక్ష్మీ, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగభూషణరెడ్డి, రామాంజినేయులు, సింగారెడ్డి, శంకరప్ప, గోవిందప్ప, మున్నా, రామాంజి, మనోహర్, అధికారులు, దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

**రొద్దం:** స్థాని బస్టాండ్ సమీపాన ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆదివారం ఎంపీపీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**గోరంట్ల:** అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక బస్టాండు సర్కిల్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి ఉపాధ్యాయ, దళిత సంఘాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రమీల, జెడ్పీటీసీ పాలేజయరాంనాయక్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

**పెనుకొండ:** పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్లో వద్దనున్న అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు, ఉద్యోగులు యూటీఎఫ్ నాయకులు సుధాకర్, రమేష్, నబీ, తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. స్థానిక కోర్టులో న్యాయవాదులు మదన్‌మోహన్‌రెడ్డి, ఏజీపీ భాస్కరరెడ్డి, మోహన్‌నాయక్, సుదర్శనరెడ్డి, నాగార్జున, శ్రీరాములు, శరత్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**అగళి:** మండల కేంద్రంలోని వివిధ ప్రజా సంఘాలు, పార్టీల నాయకులు అంబేడ్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్‌లు లక్ష్మమ్మ శివకుమార్, ముద్దరాజు, నాయకులు సురేష, మధు, కాంతరాజు పాల్గొన్నారు.

**గుడబండ:** మండల కేంద్రంలో వివిధ ప్రజా సంఘాలు, పార్టీల నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్ నాయకులు పాల్గొన్నారు.

**చిరస్మరణీయుడు అంబేడ్కర్**

**సోమందేపల్లి:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిరస్మరణీయుడని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషా శ్రీ చరణ్ తెలిపారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం సోమందేపల్లిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె నివాళులర్పించారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకట రత్నం, జెడ్పీటీసీ అశోక్, వైస్ సర్పంచ్ పరందామ, నాయకులు నరసింహమూర్తి, రమాకాంత్ రెడ్డి, ఈశ్వర్, కంబాలప్ప, సజ్జారెడ్డి, బాబు, నాగభూషణం, ఆది నారాయణ రెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**చిలమత్తూరు:** స్థానిక గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయాధికారి మల్లికార్జున అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. శెట్టిపల్లిలో ఎంపీటీసీ జగన్మోహన్‌రెడ్డి చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

**రొళ్ల:** స్థానిక రత్నగిరి రోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, మడకశిర అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు తదితరులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేరుద్దామని పిలుపునిచ్చారు. కాకి గ్రామంలోని చెరువు కట్ట వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. రొళ్ల గల డా.అంబేడ్కర్ విగ్రహానికి సీడబ్ల్యూసీ సభ్యుడు రఘువీరారెడ్డి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబండ జీబీ శివకుమార్, గుడిబండ మండలం కన్వీనర్ డీఎల్ యంజారేగౌడు, మాజీ మండల కన్వీనర్ తిమ్మప్ప, గుడిబండ జెడ్పీటీసీ భూతరాజు, మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్, జేసీఎస్ కన్వీనర్ లోకేష్, కాకి వైస్ సర్పంచ్ రాజు, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంతోష్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు నగేష్‌రంగారెడ్డి, కాంతరాజు, శశికుమార్, రవికుమార్, చిత్తయ్య, బోయ రామక్రిష్ణ, బసవరాజు, ఆంజినేయులు, సొఫీఫ్ పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాదాల నివారణ అందరి బాధ్యత



కరపత్రాలు విడుదల చేస్తున్న ఫైర్ అధికారి ప్రభాకర్, సిబ్బంది

**హిందూపురం అర్బన్:** అగ్ని ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని అగ్నిమాపక శాఖ అధికారి ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం అగ్ని ప్రమాదాలపై ఫైర్ స్టేషన్ వద్ద ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డా. శ్రీనివాసనాయక్ పోస్టర్లను విడుదల చేశారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలను పంపిణీ చేశారు. అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే 101కు సమాచారం ఇవ్వాలని లేదంటే హిందూపురం ఫైర్ ఆఫీసర్(9963739702) నంబర్‌కు తెలియజేయాలని కోరారు.

**మడకశిరరూరల్:** ప్రజలకు అగ్ని ప్రమాదాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ అభిలాష్ కోరారు. పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయని ఈ నేపథ్యంలో అగ్ని మాపక సిబ్బంది సమర్థవంతంగా పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో అగ్ని ప్రమాదాలు నివారించడానికి ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఎలా నివారించుకోవాలో ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలు కూడా అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.